ప్రజాశక్తి

Vol. 2, no. 81

(Mar. 27, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 81

(Mar. 27, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 27-3-47 గురువారం [సంచిక 81

మిత్రరాజ్యసమితి అవసర సమావేశం జరపాలి

వాషింగ్టన్, మార్చి 25

గ్రీసు పరిస్థితులను గురించి చర్చించడానికి మిత్ర రాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అవసర సమావేశం జరపాలి అని కోరుతూ అమెరికా శాసనసభ్యులు క్లాడ్ పెప్పర్ (డెమాక్రటిక్ పార్టీలో అభివృద్ధికరవర్గానికి చెందినవాడు) గ్లెన్‌టైలర్‌లు ఒక ప్రకటనచేశారు.

ఆహారపదార్థాల [illegible]కి సోవియట్‌తో బ్రిటన్ ఒడంబడిక

లండన్, మార్చి 25

సోవియట్‌తో బ్రిటన్ మొట్టమొదట సారిగా ఒక ఆహార సప్లయి ఒడంబడిక కుదుర్చుకుంది. దీని ప్రకారం రష్యా బ్రిటన్‌కు 1 కోటి 25 లక్షల ధాన్యం [illegible] దినుసులు సప్లయి చేయడానికి అంగీకరించింది.

బ్రిటిష్ వ్యాపారకాలకు, సోవియట్ ప్రభుత్వానికి మధ్య యింకా యితర ఒడంబడికలను గురించి సంప్రతింపులు జరుగుతున్నాయని ప్రభుత్వం ప్రకటించింది.

అస్సాంలో పోలీస్‌కాల్పులు

9 మరణాలు, 8 గురికి గాయాలు

షిలాంగు, మార్చి 25

అస్సాం భూములలో బెంగాల్ ముస్లిం రైతులు వచ్చి చేరుతుండగా, వారిని తొలగించాలని అస్సాం ప్రభుత్వం నిశ్చయించింది. అందుపై రైతులు భూముల నాక్రమించుకోవాలని ముస్లింలీగు ఉద్యమాన్ని లేవదీసింది.

బార్పేట డివిజన్‌లో ప్రభుత్వం రిజర్వు పోలీసులు వచ్చిన మైదానాలలో రైతులు చేరుతుండగా కాల్పులు సాగించారు. అందులో 9 మంది చనిపోయారు. ఒక స్త్రీకూడా చనిపోయినవారిలో వుంది. మరి 8 మంది తీవ్రంగా గాయపడ్డారు.

ఈ అంశాన్నిగూర్చి అస్సాం అసెంబ్లీలో పోలీసుమంత్రి ఇలా వివరించాడు:

"రిజర్వు మైదానాలను ఆక్రమించ కూడదని అన్నిపార్టీలవారు 1945 జులైలో ఒక ఒడంబడికకు వచ్చారు. ఇప్పుడు అందుకు విరుద్ధంగా మార్చి 18 మంది 21 వరకు బార్పేట సబ్‌డివిజన్ లోని రెండుమైదానాలను కొందరు ఆక్రమించారు. వారు తొలగిపోవాలని ఇచ్చిన ఉత్తర్వులను ధిక్కరించి, హింసకు దిగారు. అందుపై పోలీసులు కాల్చారు. తిరిగి తమపై ప్రజలు తిరుగబడగా పోలీసులు కాల్పులు సాగించారు. అందులో 6 మంది ఒక స్త్రీతోపాటు చనిపోయారు. మరి నలుగురు గాయపడ్డారు.

"రైతులింకా ఉత్తర్వులను ధిక్కరిస్తూనే ఉన్నారు. ఈ విషయాలు కోర్టులో విచారణకు వస్తాయి కాబట్టి ఇప్పుడింతకన్నా వివరించలేను."

లీగు నాయకునిపై నిషేధ ఉత్తర్వు

అస్సాం ప్రభుత్వం ముస్లింలీగు కౌన్సిల్ సభ్యుడైన మహిధర్ రాజా చౌదరిని దారాంగు జిల్లాలో ప్రవేశించరాదని నిషేధించింది.

రైతులపై జమీందార్ల దౌర్జన్యం

ఘర్షణలో ఒకరి మరణం

గోండ్, మార్చి 25

బక్షారియా (యు.పి.) అనే గ్రామంలో జమీందార్లు రైతులకుపంటలో సరిగాభాగమివ్వ నిరాకరించారు. అందుపై ఘర్షణ ప్రారంభమైంది. జమీందారు మనుషులు దౌర్జన్యానికి దిగారు.

ఘర్షణలో ఒకరు చనిపోయారు, 8 గురికి తీవ్రంగా గాయాలు తగిలాయి. రెండు ఇళ్ళు తగులబడ్డాయి.

పోలీసులు 23 గ్గురిని అరెస్టు చేశారు. రివెన్యూమంత్రి గోండాకువచ్చి అధికారులతో ఈ విషయమై సంప్రతించారు.

కామన్వెల్తులో ఇండియా ఉండాలట

లార్డు వేవెల్ దురాశ

లండన్, మార్చి 25

మాజీ ఇండియా వైస్రాయి వేవెలు ఈ రోజిక్కడికి వచ్చాడు. రాయిటర్ విలేకరితో అయన ఇలా అన్నాడు.

"సంపూర్ణ స్వపరిపాలన ఏర్పరచే బాధ్యతను నా తర్వాతి వైస్రాయికి అప్పగించివచ్చాను. అయన తగాదాలు లేకుండా భారతదేశాన్ని నడపగలడని విశ్వసిస్తున్నాను. అలా అయితే అందరికీ అనుకూలమైనరీతిగా భారతదేశంలో, మన కర్తవ్యం నెరవేర్చగలుగుతాము.

"బ్రిటిష్ కామన్వెల్తుతో సంబంధంగల సంయుక్త భారతదేశానికి అధికారాన్ని అప్పగించగలమని నేను ఆశిస్తున్నాను" అని వేవెల్ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ఉద్దేశాన్ని కామన్వెల్తు అనే ముసుగుతో వెలువరించాడు. భారతదేశం అఖండముగా పరిగా, అభివృద్ధి చెందుతుందనే విశ్వాసం నాకుంది కాని, "ఆదేశం చాల ప్రమాదకరమైన గడ్డు సంవత్సరాలను దాటవలసి ఉన్నది" అన్నాడు. బ్రిటన్ ఒకవేపు చీల్చి పాలించే విధానంతో పంజాబులోలాగా కొట్లాటలు రెచ్చగొడుతూంటే, ప్రమాదకరమైన రోజులుగడవాలని ఈయన కుష్క-ప్రియాలు పలుకుతున్నాడు.

వేవెల్ త్వరలో అట్లీని కలుసుకొని భారతదేశ పరిస్థితినిగూర్చి వివరిస్తాడు. అట్లీ తన మంత్రులతో యీ విషయమై వచ్చే మంగళవారం బహుశా మంతనాలు సాగిస్తాడు.

చైనా కమ్యూనిస్టు పార్టీపై కొమింటాంగు నిషేధం

నాన్‌కింగు, మార్చి 25

కొమింటాంగు నియంతృత్వ ప్రభుత్వం చైనా కమ్యూనిస్టుపార్టీని నిషేధించింది. అయుధాలను కిందపెట్టి, తమకు శరణు జొచ్చే వరకు ఈ పార్టీని చట్టవిరుద్ధమైన సంస్థగానే పరిగణిస్తామని. కొమింటాంగు ప్రభుత్వ సమాచారశాఖ మంత్రి ప్రకటించాడు.

కమ్యూనిస్టుపార్టీ బలం

చైనా కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం 20 లక్షలు. కమ్యూనిస్టు పాలనకిందఉన్న ప్రదేశంలో జనసంఖ్య 13 కోట్లు - మొత్తం చైనా జనాభాలో మూడు నాలుగోవంతు. చైనాలో ప్రధాన పార్టీల్లో మూడవదయిన 'డెమాక్రటిక్ లీగు' కమ్యూనిస్టు ఉద్యమం పట్ల సానుభూతి కలిగిఉంది. ఇలాంటి కమ్యూనిస్టు పార్టీని నిషేధిస్తున్నామనడం ఎంత హాస్యాస్పదమో అందరూ గుర్తిస్తున్నారు.

నియంతృత్వాన్ని రద్దు చేస్తున్నట్లు నటన

కొమింటాంగు ప్రభుత్వాన్ని విస్తృతం చేయాలని లోగడ జంగ్-కై-షేక్ జరిపిన బూటకపు రాజ్యాంగసభ తీర్మా[illegible] దీనిని అమలు జరుపుతున్నామం[illegible] టాంగు పార్టీ మొన్న 'యువ[illegible]' 'డెమక్రటిక్' పార్టీలతో సంప్ర[illegible]పింది. ఈ రెండింటిలో [illegible] జంగ్ కై-షేక్ స్థాపించిన [illegible] రెండవది కొమింటాంగు చే[illegible] బొమ్మగా పనిచేస్తూంది. ఈ రెండు [illegible] సహకారంతో కొమింటాంగు ఏకస[illegible]తృత్వాన్ని రద్దుచేసి, సంయుక్త ప్ర[illegible] స్థాపించడానికి ఒడంబడిక కుదిరిందని [illegible] ప్రకటించారు

కమ్యూనిస్టుపార్టీతో తగాదాను [illegible] పద్ధతుల్లో పరిష్కరించాలనికూడా [illegible] వేశంలో తీర్మానించారట. కమ్యూనిస్టు[illegible] గురించి ఈ వేళ జరిగిన ప్రకటన[illegible] ఈ తీర్మానం బండారమూ, అసలు సంప్ర[illegible]తింపుల బండారమూ బయటపడుతున్నాయి.

మతంపేర-ఆర్థిక బహిష్కారం తప్పు

గాంధీజీ ఉద్బోధ

పాట్నా, మార్చి 25

గాంధీజీ ప్రార్థనసభలో ఇలా అన్నారు.

"బాలిరిమందినేను వచ్చిన తర్వాత తిరిగి పరిస్థితి అధ్వాన్నమవుతున్నదని తెలుస్తున్నది. నేనిక్కడున్నా అక్కడచేయవలసిన పనే చేస్తున్నాను. హిందువుల, ముస్లిములకూడ తమ ప్రవర్తనను మార్చుకోవాలి.

"ఒక మతంవారిని ఇంకొక మతంవారు ఆర్థికంగా బహిష్కరించరాదు. పాట్నాలోని హిందువులు ముస్లిం షాపులకు వెళ్ళకుండా బహిష్కరించడం సరికాదు."

పంజాబు స్థితి చక్కబడుతున్నది

లాహోరు, మార్చి 25

లాహోరు శాంతంగా ఉంది. కాని, కొట్లాటలు రేపెట్టడానికి మరొక ప్రయత్నం జరిగింది. జాండియాలాలో ఒకచోట [illegible] ప్రయత్నం సాగింది. గుర్గాన్ జిల్లాలోని హోడాల్‌లో కొట్లాటల్లో 9 మంది చనిపోయారు. ఇళ్ళు, షాపులు తగులబడినవి. ఒక పటాలాన్ని ప్రభుత్వం అక్కడికి పంపింది.

ముల్తాన్‌లో హిందువులు - ముస్లిములు కలిసి సమావేశమై చర్చించుకున్నారు. ముస్లిములకైన నష్టాన్ని హిందువులు భరించాలని, హిందువులకైన నష్టాలను ముస్లిములు భరించాలని తీర్మానించుకున్నారు.

అకాలీలంగు ముస్లిములే కొట్లాటలు రెచ్చగొట్టారనిచేసిన ప్రకటనను ఖండిస్తూ పంజాబు రాష్ట్రంలీగు ఉపాధ్యక్షుడు సాదిక్ హుస్సేన్ ఒక ప్రకటన చేశాడు. సిక్కునాయకులు అవేశకరమైన ప్రసంగాలు చేశారన్నాడు.

"ముస్లిములు తమ పొరుగువారిని రక్షించకనే పోయిఉంటే మరణసంఖ్య మరింత పెరిగిఉండేదన్నాడు.

ఢిల్లీలో తగాదాలు

ఢిల్లీలో అక్కడక్కడ మాత్రం ఒంటరిగా చిక్కినవారిని కొడుతున్నారు. అందులో ఒకరు చనిపోయారు. మిలిటరీ గస్తీ తిరుగుతున్నది. ఢిల్లీ తగాదాలగూర్చి కేంద్రశాసనసభలో సిరసన తీర్మానాన్ని లీగుసభ్యుడు ప్రతిపాదించాడు. కాని సర్దార్ పటేల్ ఇలాంటివి నేడున్న పరిస్థితిలో చర్చించడం మంచిది కాదన్నారు. తర్వాత తీర్మానం ఉపసంహరించుకున్నారు.

సరిహద్దు రాష్ట్రంలో

నిన్న హావెలియన్ అనేచోట ప్రజలు 144 సెక్షన్‌ను ధిక్కరించి సమావేశమయ్యారు. వారిని చెదరగొట్టేందుకు మిలిటరీ తుపాకులు పేల్చింది. ఒకరు చనిపోయారు. ఒకరు గాయపడ్డారు. మర్దాన్‌లో ఇద్దరిని పొడిచి చంపివేశారు.

అబ్బోటాబాదు దగ్గర పోలీసు కాల్పులు జరిగాయి.

అఖిలాశియా సభ

ఉపసంఘాల చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 25

అఖిలాశియా మహాసభ ప్రతినిధులు విడివిడి గ్రూపులుగా చర్చలు సాగిస్తున్నారు. (ఏయే సమస్యలు చర్చించేది ఇదివరకు.)

చర్చలింకా ఒక నిర్దిష్ట స్వరూపానికి రాలేదు. ఆచార్య కృపలానీ ప్రతినిధులందరికీ ఈరోజు సాయంత్రం సన్మానం జరిపారు.

ఆశియాసభ జయప్రదంకావాలనికోరుతూ లండన్‌నుండి చాలామంది పార్లమెంటు సభ్యులు, బ్రైల్స్‌ఫర్డ్ మొదలైన రచయితలు ఒక సందేశంపంపారు.

బెంగాల్‌లో సర్వవ్యాప్తసమ్మె

ట్రాంవే పనివారి-సమ్మెకు సానుభూతిగా

మార్చి-28 న జరగాలని

బెంగాల్ రాష్ట్రట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఆదేశించింది

కలకత్తా, మార్చి 24

ట్రాంవే పనివారు చేస్తున్న సమ్మె ఎడల సానుభూతి చూపుతూ మార్చి 28 వ సర్వవ్యాప్త సమ్మె చేయాలని బెంగాల్‌రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు పిలుపునిచ్చింది.

వాటర్‌వర్క్సు పనివారు సమ్మెలో చేరడానికి నిర్ణయం ప్రకటిస్తూ కలకత్తా పౌరులు మార్చి 28 కి నీరు నిలవచేసుకొనమని హెచ్చరించారు.

వర్తక గుమాస్తాల సంఘాల ఫెడరేషన్ కూడా సమ్మెలో చేరడానికి నిర్ణయించింది. బస్సుపనివారిసంఘం సమ్మెలోచేర నిర్ణయించింది.

సర్వవ్యాప్తసమ్మెను సమర్థిస్తూ అందరూ సమ్మెలో చేరాలని పార్వర్డుబ్లాకు నాయకులు పంతకాలతో విజ్ఞప్తిని ప్రకటించారు.

రాష్ట్ర ట్రేడ్‌యూనియన్‌కాంగ్రెస్ తరఫున శ్రీ మృణాలకాంతిబోసు, డాక్టరు ఎ.ఎం. మాలిక్ ఎమ్. ఎల్. ఏ. (లీగ్ అసెంబ్లీపార్టీ అడిషనల్ చీఫ్‌విప్) గార్లు కార్మిక మంత్రి షంసుద్దీన్ అహమ్మద్‌తో ట్రాంవేసమ్మెను గూర్చి సంప్రదించారు. కార్మికులకు బాకీల విష్కారానికి ప్రభుత్వం పూచీపడడం గాని, తెల్లయజమానుల చేతిలోని ట్రాంవే కంపెనీమీద ఒత్తిడి తేవడంగాని బెంగాల్ ప్రభుత్వం చేయదని చెప్పవేశాడు. రెండో వేపున సమ్మె చట్టవిరుద్ధమని ప్రకటించి కార్మికులను, కార్మిక నాయకులను అరెస్టు చేస్తున్నారు.

కాంగ్రెస్ విముఖత

ట్రాంవేకార్మికుల సమ్మెకు సానుభూతిగా జరుగబోయే ఈసర్వవ్యాప్త సమ్మెను వ్యతిరేకిస్తూ బెంగాల్‌రాష్ట్ర కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షులు సురేంద్రమోహన్ ఘోష్ ఒక ప్రకటన చేశారు. మతకలహాలభయం చూపించి సమ్మె అపమని ఆయన సంస్థలను కోరారు.

పోలీసుల సమ్మె

మిలిటరీ ఆఫీసరుకు గాయాలు

పాట్నా, మార్చి, 25

గయలో మాజిస్ట్రేటు కోర్టుధిక్కారణ నేరంక్రింద ఒక పోలీసు ఆఫీసరును శిక్షించాడు. అందుపై అక్కడి పోలీసులు సమ్మె చేశారు.

ఆ సందర్భంలో తమకున్న కష్టస్థితిని తెలుపుకుంటానికి పాట్నా పోలీసులు ఒక బహిరంగసభ జరుప నిశ్చయించారు. అందుకు అధికారులు ఒప్పుకోలేదు.

మిలిటరీని ఇతర పోలీసులను పిలిపించారు. ఘర్షణజరిగింది ఒక ఆఫీసరు గాయపడ్డాడు. మిలటరీపోలీసులైనులో గస్తీతిరుగుతున్నది. వివరాలు తెలీలేదు. ప్రభుత్వ ప్రకటన ఇంకా వెలువడలేదు.

అల్బేనియాపై నేరం మోపుటకు బ్రిటన్ అమెరికా ప్రయత్నం

సోవియటు వీటో

న్యూయార్కు, మార్చి 25

అల్బేనియా సముద్రంలో మందుపాతరలు పెట్టి, బ్రిటిష్ యుద్ధనావలకు నష్టం కలిగించింది. అంటూ బ్రిటిష్ ప్రభుత్వం అల్బేనియా ప్రభుత్వంపై ఒక ఫిర్యాదును భద్రతాసంఘం ఎదుటపెట్టింది.

బ్రిటిష్ ఫిర్యాదుతో ఏకీభవించవల్లు మాట్లాడుతూ అమెరికా ప్రతినిధి ఒకప్రతిపాదన పెట్టాడు. ఆ మందుపాతర అల్బేనియా ప్రభుత్వమే పెట్టివుండక పోవచ్చు. కాని, ఆ మందుపాతరం ఉన్నాయన్న సంగతి అల్బేనియాకు పూర్తిగా తెలిసే ఉంటుంది. అని ఈ ప్రతిపాదన.

దీనిపైనీ వేళ ఓటింగ్ జరిగింది. అన్యాయంగాఅల్బేనియాపై నేరంమోపుతూన్న ఈప్రతిపాదనను సోవియటు, పోలెండు ప్రతినిధులు వ్యతిరేకించారు. అమెరికా, ఫ్రాన్సు, చైనా, ఆస్ట్రేలియా మొదలైన దేశాలు అనుకూలంగా వోటుచేశాయి. సిరియా వోటింగులో పాల్గొనలేదు. తగాదాలో ఒక పక్షం కాబట్టి బ్రిటన్ వోటు చేయలేదు.

ఎక్కువమంది అనుకూలంగా ఓటుచేసినా అగ్రరాజ్యాల్లో ఒకటైన సోవియటు వీటో చేసింది కాబట్టి ఆ ప్రతిపాదన ఓడిపోయిన దానికింద లెక్క వేయబడింది. కాని, అల్బేనియా సమస్యను కార్యక్రమంలో ఉంచుతానని అధ్యక్షుడు అన్నాడు. సోవియటు ప్రతినిధి గ్రోమికో అందు కాక్షేపించాడు. ఆ అక్షేపణ త్రోసిపుచ్చాడు.

ఇకపై సమస్యను అంతర్జాతీయ కోర్టు యెదుట పెడతామని బ్రిటిష్ ప్రతినిధివర్గ సభ్యుడు విలేఖరులతో అన్నాడు.

విచారణలో బయటపడ్డ విషయాలు

అల్బేనియాపై బ్రిటిష్ ఫిర్యాదు విషయంలో జరిగిన విచారణలో గుట్టు చాలా బయటపడింది.

మధ్యధరాసముద్రంలో మందుపాతరలను తొలగించడానికి ఏర్పడిన సంఘంలో అల్బేనియానుకూడా చేర్చుకోవాల్సిందని 1946 లో

(మిగతా 4 వ పేజీలో)

ప్రజాశక్తి

1947 మార్చి 27 : గురువారం

చిలకలూరిపేట పోలీసు కాల్పులు

దోషులైన ఉద్యోగుల శిక్షించాలి

చిలకలూరిపేట పొగాకు కార్మికులపై పోలీసు సబిన్స్పెక్టర్ కాల్పులు సాగించిన దారుణవార్త ఒక్క కార్మిక లోకాన్నేగాక, ప్రజానీకాన్నంతటినీ కలవర పెడుతోంది. ఒక యువకుడు కన్నుమూయి మరణావస్థలో వున్నాడు. మరొక యువకుడు అంగవైకల్యం పొందనున్నాడు. పోలీసు అధికారుల యజమానుల, రౌడీల దురాగతాలకు లోనైన ఏడుగురు కార్మికులింకా హాస్పిటల్లో చికిత్సపొందుతున్నారు.

ఇంతటా కార్మికులీ దౌర్జన్యం పొందడానికి చేసిన నేరం ఏమిటి? ఎన్నిరెట్లో జీవితవ్యయం పెరిగిన ఈరోజుల్లో పొగాకు కార్మికులు కోరినది ...

చిలకలూరిపేట కాల్పులపై బహిరంగవిచారణ జరపాలి

దోషులను శిక్షించాలి

కార్మిక సంఘ నాయకుని ప్రకటన

చిలకలూరిపేట, మార్చి 25

పొగాకు కార్మికసంఘ కార్యదర్శి యం. వి. సుబ్రమణ్యంగారిలా వ్రాస్తున్నారు:

చిలకలూరిపేటలో నేషనల్ టుబాకో కంపెనీలో 1000 మంది కార్మికులు సమ్మె చేస్తున్నారు. (నిన్న 1200 అని ప్రకటించిన వార్త పొరపాటు. సం.) ఇతర కంపెనీల కంటె ఇక్కడ రు. 0-1-0 తక్కువ ఇస్తున్నారు. అందుచే 14 వ తేదీన కూలీలు సమ్మెచేశారు. 16 వ తేదీన యజమానులు కూలీల కోర్కెలను అంగీకరించుటచే పనిలోకి వెళ్ళారు.

కాని యజమానులు తమ వాగ్దానం నిలబెట్టుకోలేదు వాగ్దానం చేసిన అదా కూలి ...

దారు. తమ సమ్మె న్యాయమైనదని, తప్పక విజయవంత మవుతుందని వారికి గాఢమైన నమ్మకమున్నది. ప్రజానీకమంతా వారికి అండగా యున్నది.

ప్రభుత్వం వెంటనే జోక్యం కల్గించుకొని కార్మికులకు న్యాయం కలుగజేయాలి. ఆంధ్ర కార్మికులు, ప్రజలు తీవ్రమైన ఆందోళన చేయాలి. అన్ని రాజకీయపక్షాలు దీనికి చేయూత నివ్వాలి.

(1) కాల్పులకు కారకులైన సబ్ఇన్స్పెక్టరు, ఇతర అధికారులను వెంటనే తొలగించి అరెస్టుచేయాలి.

(2) కాల్పులకు గురియైన కార్మిక కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలి.

(3) కాల్పులను విచారించేందుకు విష్పాక్షికమైన అనధికారవిచారణకమిటీని వెంటనే నియమించాలి.

(4) కార్మికుల కోర్కెలంగీకరించి అందరినీ పనిలో పెట్టుకోవాలి.

(5) సమ్మెకాలానికి పూర్తిజీతంఇవ్వాలి.

(6) అరెస్టయినవారిని వెంటనే విడుదల చేయాలి

కాల్పుల అనంతరం పోలీస్ అత్యాచారాలు

సాక్ష్యమివ్వవచ్చినవారి అరెస్టు మళ్లీకాల్పులుచేస్తామని బెదరింపు

(మా విలేఖరి)

గుంటూరు, మార్చి 26

శాంతియుతంగా పికెటింగు చేస్తూవున్న చిలకలూరిపేట నేషనల్ టుబాకో కంపెనీ కార్మికులపై పోలీసులు జరిపిన దారుణ ...

ప్రెస్ యజమానుల కార్మిక వ్యతిరేకత

కోర్కెలంగీకరించకుండా కుట్రలు

రాజమంద్రి, మార్చి 21

రాజమంద్రి ప్రెస్కార్మికుల కోర్కెలను అంగీకరించిన కొద్ది ప్రెస్లలో తప్పితే, తక్కిన ప్రెస్సులన్నిటిలోనూ లాకౌటు సాగుతూనేవుంది. 12 వ తేదీని మెజిస్టిక్ ప్రెస్ యజమాని కార్మికులతో సమాధానానికి వచ్చారు. కార్మికులు ఒకపూట పనిచేశారు. కాని, యితర యజమానుల ఒత్తిడికి లొంగిపోయి, మెజస్టిక్ ప్రెస్ యజమాని మళ్ళా తన ప్రెస్ మూసివేశారు.

ప్రెస్ యజమానుల దుష్ప్రవర్తనను తెలియచేయడానికి 19 వ తేదీని కార్మికులు సబ్ కలెక్టరు వద్దకు రాయబారం వెళ్ళారు. కొందరు యజమానులు కార్మికుల కోర్కెలను తీర్చడానికి సిద్ధమైనప్పటికీ, ప్రెస్ యజమానుల సంఘం యెలా అడ్డుపడుతూ వుందో కార్మిక ప్రతినిధులు నిరూపించారు. దానిపైని సబ్ కలెక్టరు చింతామణిప్రెస్ యజమానిని గట్టిగా మందలించారు. కాని సంభాషణ మధ్యలో కన్సిలియేషన్ అఫీసరు కలిగించుకొని,కార్మికులుచట్టవిరుద్ధంగాసమ్మె చేస్తున్నారంటూయజమానులపాటనేపాడారు ప్రెస్సులను మూసివేసుకుని యజమానులు కార్మికులను పనిలోనికి రాకుండా అటంకపరుస్తూంటే, కన్సిలియేషన్ అఫీసరు కార్మికులే సమ్మెచేస్తున్నారనడం హాస్యాస్పదంగావుంది. తరవాత సబ్ కలెక్టరు లేబరు కమీషనరును ఆర్బిట్రేటరుగా అంగీకరించమని యిరుపక్షాలకు చెప్పారు. యజమానులను లాకౌట్ మానమనీ, కార్మికులను పనులలోనికి వెళ్ళమనీ చెప్పారు. ...

ఫాక్టరీకార్మికుల బర్తరఫ్

యూనియన్లో పనిచేస్తున్నందుకు శిక్ష

తాడేపల్లిగూడెం, మార్చి ...

తాడేపల్లిగూడెం డివిజన్ ఫాక్టరీ ... యూనియన్ కార్యదర్శి, యం. ... ... క్రింది ప్రకటన చేస్తున్నారు.

తాడేపల్లిగూడెం డివిజన్ ఫ్యాక్టరీ ... యూనియన్లో ఉత్సాహంగా పనిచేస్తున్న (1) కొండవల్లి కాశియ్య, (2) ... వీరన్న, (3) ... సూర్యనారాయణ, (4) ... (5) ... సత్యనారాయణరాజు గార్లను సవిత్రు రైసుమిల్లు మేనేజరు పనిమంది తొలగించారు. సవిత్రు రైసుమిల్లు కమిటీలో ... వీరిపై మేనేజరు యిదివరలో అనేక ... నిర్బంధాలు సాగించినా వీరు యూనియన్ను విడవాడనందున చివరకు పనిమంది పూర్తిగా బర్తరఫ్ చేశారు. ఈ బర్తరఫ్ కాబడిన కార్మికులందరూ తమతమ పనులపట్ల శ్రద్ధతో పనిచేస్తూ, ఈవరలో అనేకపర్యాయములు యజమానుల అభినందనలకు పాత్రులైన వారే.

ప్రభుత్వం, కార్మికులు తమ సంఘాల ద్వారా తమహక్కులకై పాటుపడే హక్కును గుర్తించింది. కార్మికులు స్థాపించుకున్న సంఘాలను రిజిష్టర్ చేస్తున్నది. కాని ప్రభుత్వం గుర్తించిన ఈహక్కును సవిత్రు రైసుమిల్లు మేనేజరు రావూరి అప్పారావుగారు నిరాకరిస్తున్నారు. రావూరి అప్పారావుగారు ఈమధ్యనే కార్మికులవల్ల అక్రమంగా ప్రవర్తించినందున శ్రీ భీమవరం సబ్డివిజనల్ మాజిస్ట్రేటుగారు కలుగ చేసుకుని, ... వలసిన మాటలు అన్నారు. అయినా వీరికి ఇంకా తెలివిరాలేదు. దీనికికారణం ప్రభుత్వం ఎంతసేపూ కార్మికులపై దాడిచేస్తూ యజమానుల అక్రమాలను అణచక పోవటమే.

ప్రభుత్వం వెంటనే కలుగ చేసుకుని చట్టాలను ధిక్కరించే అప్పారావుగారిలాంటి మేనేజర్లపై తగినచర్య తీసుకొని, పైకార్మికుల్ని పనులలో పెట్టించ కోరుతున్నాము.

పేకమిషన్ రిపోర్టు ప్రకటించాలి

బిట్రగుంట బ్రాంచి తీర్మానం

బిట్రగుంట, మార్చి 17

యం. యస్. యం. రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ బిట్రగుంట బ్రాంచి కార్యవర్గం ఎ. పరసింహులుగారి అధ్యక్షతను సమావేశమయింది. ఈ క్రింది తీర్మానాలు చేశారు.

బిట్రగుంటలోపనిచేసి, ప్రస్తుతం బెజవాడలోకో గుమాస్తాగావున్న యస్.కన్నన్పైని, లంచాలు తీసుకుంటున్నాడని అనేకసార్లు జనరల్ మానేజరుకు ఫిర్యాదు చేసినప్పటికీ ...

టంగుటూరులో సమ్మె

సత్తెనపల్లి తాలూకా ఎరుకల మహాసభ

సత్తెనపల్లిలో మార్చి 29 న ...

పొగాకు యజమానుల కుట్రల వైఫల్యం

పొగాకు ముఠా కార్మికుల విజయం

గుంటూరు, మార్చి 21

ఇతర గ్రామాలవెళ్ళి పొగాకుమచ్చు చూచుటకు మామూలుగా కంపెనీలో పనిచేయుచున్న ముఠా కార్మికులలోనే ఒకనిని యజమానులు తమవెంట తీసుకవెళ్ళుచుంటారు. వానికి రోజుకూలి యిన్వవలెను. ముఠా కార్మికులు తాముచేసిన పనిలోవాటా యిస్తూ ఉంటారు. మిద్దవల్లి వెంకటరత్నం, వెంకట సుబ్బారావుఅనే పొగాకు వ్యాపారులు ముఠా కార్మికులకు సంబంధించని నారయ్య అనే కొత్తవానిని తీసుకవెళ్ళి వానికి బేటాయిచ్చి ముఠాలో చేర్చుకొన వలసిందిగా ముఠా కార్మికులను వత్తిడి చేయుటం జరిగింది. ముఠా కార్మికులు, తమకు యిష్టంలేని, సంఘవ్యతిరేకమైన వానిని తమ ముఠాలో చేర్చుకొనుటకు అంగీకరించలేదు.

అందుమీదట 4.3.47 తేదీనుండి మిద్దవల్లి వెంకటరత్నం, వెంకటసుబ్బారావు గారలు కార్మికులను పనిమండి తొలగించారు. ఇతర కార్మికులెవ్వరూ ఎంతప్రయత్నించినా పనిలోకిరాలేదు. ...

వారి లొంగక తప్పిందికాదు. ది 19.3.47 న కార్మికులందరిని పిలిచి పని లోకి రావలసిందిగా చెప్పారు. పనిలో కొత్త వారిని పెట్టినపుడు, ముఠా యిష్టమువచ్చిన వారినే పెట్టుకొనుటకు అంగీకరించారు.

నెలలుదాటినా సమ్మెను పరిష్కరించలేదు

ఏలూరు ఆయిల్ మిల్లు యజమాని వైఖరి

ఏలూరు, మార్చి 22

ఏలూరు ఫ్యాక్టరీ కార్మికసంఘం కార్యదర్శి, ఎ. వి. సుబ్బారావుగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

ఏలూరుపట్టణంలో 22.1.47 న ఆయిల్ మిల్లు ఫ్యాక్టరీ కార్మికులు జీతాల హెచ్చింపు; కరువుభత్యం వగైరా కోర్కెలకోసం సమ్మె చేశారు. 27 వ తేదీనే రైసుమిల్లు యజమానులు రాజీపడ్డారు. దానిప్రకారం కార్మికులు 1 నెల బోనసు, 100 కి 8½ నుండి 6¼-8 వరకు జీతాలహెచ్చింపు పొందారు. కాని కన్యకాపరమేశ్వరీ ఆయిలుమిల్లు యజమాని మాత్రం కార్మికుల కోర్కెలను తిరస్కరించి, యిప్పటికి 2 నెలల నుండి సమ్మెపరిష్కారానికి రాకుండాపోటీకూలీలను తేవడం, అధికారులతో బెదరించడం, కార్మికులలో చీలికలు తేవాలని ప్రయత్నించడం, వగైరా విచ్ఛిన్నకార్యాలు చేస్తున్నాడు. కన్సిలియేషన్ ఆఫీసరు వచ్చి రాజీసూచనలు చేసినప్పటికీ యీ యజమాని పెడచెవినిబెట్టాడు. ...

చిన్న ఉద్యోగుల అసంతృప్తి

జీతాల నిరాకరణకు నిర్ణయం

భీమవరం, మార్చి 20 ...

ఉపాధ్యాయుల కనీసకోర్కెలను కాంగ్రెసు ప్రభుత్వం నెరవేర్చాలి

ఉపాధ్యాయుల కోర్కెలపట్ల ఆంధ్ర ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సానుభూతి

బెజవాడ, మార్చి 24

మద్రాసు ప్రభుత్వం చేసిన జీతాల పెంపుదల నాన్ గజెటెడ్ ఉద్యోగుల విషయంలోనే యెంతో అసంతృప్తికరంగా వుంటే, ఉపాధ్యాయుల విషయంలో మరీ అధ్వాన్నంగా వుంది. వీరికివ్వబడిన యీ కొద్దిపాటి హెచ్చింపులో అనేక తేడాలు, కల్పించి, స్థానిక సంస్థలక్రింద నడుపబడుతున్న స్కూళ్ళయొక్క ఉపాధ్యాయులకు మరీ హీనమైన జీతాలను నిర్ణయించారు.

విద్యాభివృద్ధి విషయంలో విచారణ జరిపేందుకు ప్రభుత్వం నియమించిన పార్లమెంటుకమిటీ యుద్ధానికిపూర్వమే ఉపాధ్యాయు లందరికీ కనీసవేతనం 40 రూపాయలు వుండాలని సూచించింది. ఇంతజీతం యిస్తేనే వుపాధ్యాయుడు యెంతో బాధ్యతతోటి వుత్సాహంతోటి విద్యగరపటంలో తన కర్తవ్యాన్ని నెరవేర్చగలుగుతాడు. ... ఉపాధ్యాయులకు 8,16 రూపాయలు కనీస జీతమును నిర్ణయించారంటే యెంతోఆశ్చర్యంగా వున్నది. వాయిదతక్షణచేసి జతకాలని వీరి వుద్దేశ్యం కాబోలు

ఈ బూటకపు జీతాల పెంపుదల విషయంలోఉపాధ్యాయులు తీవ్రమైనఅసంతృప్తి చెంది, పోరాటానికి సన్నాహం చేస్తున్నారు. వీరి న్యాయమైన కోర్కెలపట్ల మద్రాసు మంత్రివర్గం చూపుతున్న నిరాదరణయే దీనికి కారణం. చివరవరకూ యిదే సంకుచిత వైఖరిని సహిస్తూ, పరిస్థితులను విషమింపచేయటంకంటె, ఉపాధ్యాయుల కోర్కెలను గుర్తించి, అసంతృప్తిని తొలగించవలసిన కర్తవ్యం కాంగ్రెసు మంత్రివర్గంపైనున్నది.

తమ న్యాయమైన కోర్కెలను మంత్రివర్గం గుర్తించేంతవరకూ వీరాడ నిర్ణయించిన ఉపాధ్యాయులపట్ల ఆంధ్ర ట్రేడ్ యూనియన్ కౌన్సిలు పూర్తి సానుభూతిని ప్రకటిస్తూంది. వీరి ఆందోళనను, వీరు సాగించబోతున్న సమ్మెపోరాటాన్ని రాష్ట్రంలోని కార్మిక సంఘాలన్నీ బలపర్చవలసినదని ఆంధ్ర కార్మికవర్గానికి విజ్ఞప్తి చేస్తున్నది.

సీనియర్ డిప్యూటీ ఇన్స్పెక్టరు శ్రీ పి సుబ్బన్నగారి అధ్యక్షతను జరిగింది.

ఉపాధ్యాయుల కోరికలను ప్రభుత్వం అనాదరణతో చూడుట విచారించవలసిన విషయమనియు, ఉపాధ్యాయుల స్వేచ్ఛను అరికట్టే సెక్షన్లు కాంగ్రెసు మంత్రులు రద్దు చేయాలనియు, వివిధ మేనేజిమెంట్లను రద్దు చేసి ప్రభుత్వమే పాఠశాలలన్నియు నడుపవలెననియు ఉపాధ్యాయుల కోర్కెలను ప్రభుత్వం నెరవేర్చనిచో ప్రత్యక్ష ప్రతిఘటనకు పూనుకొనవలెననియు తీర్మానించిరి.

ఉపాధ్యాయ సంఘాల ఐక్యతాందోళన

దాచేపల్లి

దాచేపల్లి కేంద్ర ఉపాధ్యాయ సంఘం శక్రటరీగారి అధ్యక్షతను 15.3.47 న సమావేశమై ఈ దిగువ తీర్మానాలు చేశారు.

ఒకే విద్యార్హత గల ఉపాధ్యాయుల వేతనాలు హెచ్చు తగ్గులుగా వుండరాదనియు, ...

ఆత్మకూరు

...

పాలకొల్లు

...

మీర్జాపురం జమీలో గోభూముల ఆక్రమణ

నూజివీడు, మార్చి 21

... తాసీల్దారు కొత్తపల్లి గ్రామములోహటాత్తుగా క్యాంపుచేసి, మీర్జాపురం, కొత్తపల్లి గ్రామాలకు చెందిన సుమారు 200 ఎకరముల గోచంబరుభూమిని పటారానా యిచ్చెదమని, మీర్జాపురం, కొత్తపల్లి హరిజనులను పిలిచి నమ్మించి, ఈ భూమి జమీందారుగారిదేనని చెప్పి ఏమీ తెలియని వ్యవసాయ కూలీల నుండి యకరము 1కి రు 50-0-0 లు చొప్పున 60 ఎకరములకు సుమారు 2500 రూపాయలు వసూలుచేసి ఎట్టి రశీదులు యివ్వక పదిరోజులలో పట్టాలు యిస్తామని చెప్పి వ్యవసాయ కూలీలతో ముచ్చలికాలు వ్రాయించుకొనివెళ్లారు. తిరిగి 15.3.1947 న యెస్టేటు తాసీల్దారు, కరణముగారు గొలుసు క్రాప్టాఫ్తో వచ్చి హద్దులుపెట్టి బౌండరీరాళ్ళను పాతి లోగడనుండి జమీందారుగారి హక్కుభుక్తముల్లో వున్నట్లు తుప్పలు కొట్టి ఈభూములకు చుట్టూ కంచె గుర్తును వేయించి వెళ్ళారు. ఈ చర్యను వ్యతిరేకించుతూ పై రెండు గ్రామాలరైతులు, మద్రాసుమంత్రివర్గానికి, జిల్లాకలెక్టరుకు, మహజర్లద్వారా జమీందారుదొంగ రికార్డులను సృష్టించి, అన్యాక్రాంతం చేయ జూచుచున్న గోభూమినితిరిగి గోభూమిగాకాపాడగలందులకు, అమాయకులైన హరిజనులను నమ్మించి ఎట్టి రశీదులు లేకుండా యకరం 1కి రు 50-0-0 లు చొ॥ అక్రమ వసూలుచేసిన మొత్తాన్నంతా తిరిగి ఇప్పించవలసిందిగాను తెలియపర్చుకున్నారు. ఈ యెస్టేటు వుద్యోగుల అక్రమకాండ యింతటితోనే ఆగలేదు. కొత్తపల్లి గ్రామములో కర్రా నాగయ్య, పదదయ్య, సూరయ్య అను ముగ్గురు అన్నదమ్ములు, తమ తాతతండ్రులనాటినుండి సేద్యము చేయుచున్న ...

వ్యవసాయ కూలీల కనీస కోర్కెలు

గుడివాడ తాలూకా మహాసభ

గుడివాడ, మార్చి 17

నిన్న గుడివాడ తాలూకా మహేశ్వరపురం గ్రామంలో తాలూకా వ్యవసాయ కూలీమహాసభ జరిగింది. సభకు కామ్రేడ్ అయ్యంకి దావీదుగారు అధ్యక్షత వహించారు. రాష్ట్రవ్యవసాయకూలీసంఘ ఆర్గనైజింగుకమిటీ కార్యదర్శి శ్రీ గుంటూరు బాపనయ్యగారు, కృష్ణాజిల్లా వ్యవసాయ కూలీ సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ మేరుగు శ్రీరాములుగారు సభకు హాజరయినారు. సభకు 32 గ్రామాలనుండి 82 ప్రతినిధులు హాజరయినారు.

తాలూకా వ్యవసాయకూలీసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మరిరెడ్డి లక్ష్మయ్యగారు గత సంవత్సరం రిపోర్టు చదివారు. యీ క్రింది ప్రధానవిషయాలు అందు పేర్కొనబడ్డాయి.

"తాలూకాలో 88 ఎకరాలు పోరంబోకు, 65 యకరాలు, రైల్వేబంజరు మొత్తం 128 ఎకరాలు అధికోత్పత్తి స్కీముక్రింద వ్యవసాయకూలీలు సాగుచేస్తున్నారు. దానిపై ప్రభుత్వం కూలీలను అనేక యిబ్బందులు పెడుతూంది. వి. ఫారాలు జారీచేసి, ఎవిక్షన్ నోటీసులు పంపింది. అధికారిపార్టీలు విధించింది. తాలూకా కూలీసంఘ నాయకత్వం ... బడింది. 102 గ్రామాలనుండి 6 వేల సంతకాలతో మద్రాసు ప్రభుత్వానికి కనీస కోర్కెలను గూర్చి పిటీషన్లు పంపబడినాయనీ, తాలూకా కూలీసంఘ నాయకత్వంక్రింద 6 వేల కూలీలతో తాలూకా అధికార్లవద్దకు ఆకలి యాత్ర వెళ్ళారనీ తెలియజేశారు.

తీర్మానాలు

తర్వాత కూలీల కనీస కోర్కెలు, కౌలు సమస్యలు, నిర్బంధ విద్య మొదలయిన విషయాలు చర్చించి తీర్మానాలు చేశారు.

నౌకరీ ఈనాములకు పట్టాలు యివ్వాలి

రజక మహాసభలో తీర్మానాలు

గుంటూరు, మార్చి ...

22-3-47 వ తేదీన కొరిటెపాడు (గుంటూరు)లో ఆంధ్రరాష్ట్ర రజక ... ప్రధాన కార్యదర్శి శ్రీ ... అధ్యక్షతను 6 వ గుంటూరుజిల్లా రజక మహాసభ జరిగింది.

శ్రీ పెదసనగంటి శ్రీరాములు ... తాలూకా రజక సంఘాధ్యక్షులు ... (తెలుపు) ప్రతిష్ఠాపన చేశారు. ... నాగేశ్వరరావుగారు (కృష్ణాజిల్లా ... కార్యదర్శి) సభను ప్రారంభించారు.

వివిధ గ్రామములనుండి ... ప్రతినిధులువచ్చి రజకుల ... గూర్చి చర్చించారు.

సోడా, వీలిమందు, బొగ్గు వగైరా ... వృత్తి కవసరమైన వస్తువులను ... ధరలకు రజకసంఘాల కివ్వవలెననీ, ... యీనాములకు పట్టాలివ్వవలెననీ ... నెం 1009, 3337 ల ... సంస్థలు అమలుజరపాలని, ... వించారు. కొత్త సంవత్సరానికి ... స్వామిగారిని అధ్యక్షులుగాను, ... గారిని కార్యదర్శులుగాను, ... జీతంగా వుండాలని తీర్మానించారు. ... సంవత్సరానికి శ్రీయుత అయ్యంకి దావీదు ... అధ్యక్షులుగాను, శ్రీయుత మరిరెడ్డి లక్ష్మయ్య ... ప్రధాన కార్యదర్శిగాను ఎన్నుకొన్నారు.

రాత్రికి శ్రీయుత అయ్యంకి దావీదుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది.

రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ గుంటూరు బాపనయ్యగారు ఉపన్యసించారు. బహిరంగసభకు 3000 మంది ప్రజలు వచ్చారు.

కమ్యూనిస్టుపార్టీ నిధికి కష్టజీవుల తోడ్పాటు

కామ్రేడ్స్,

కమ్యూనిస్టు పార్టీకి తోడ్పడవలసిందని రాష్ట్రపార్టీ ఇచ్చిన పిలుపునందుకొని పల్లెలు, గ్రామాలు, పట్టణాలలోని వివిధ సంఘాలు, ప్రజలు తమ శక్తికొలదీ కానుకలిచ్చి పార్టీకి తోడ్పడుతున్నారు.

మూడులక్షల నిధిని పూర్తిచేయడానికి కామ్రేడ్స్ వుత్సాహంతో కదలి పనిచేయాలి. ప్రస్తుతం మన పార్టీ అతి క్లిష్టదశలో ఉంది. మననాయకులుఅనేకులు డిటెన్షన్లకు, శిక్షలకు గురి అయ్యారు. ముఖ్యులందరు అజ్ఞాతవాసంలో వున్నారు. ఈ పరిస్థితులలో ప్రతి కామ్రేడు రెట్టింపు బాధ్యతతో పనిచేసి మన నాయకులు లేని లోపాన్ని పూర్తిచేసుకోవాలి. సం.

భీమవరం తాలూకా

నాయూడు సామాన్య రైతులు వ్యవసాయ కూలీలు కలిసి యిచ్చిన మొత్తం	రు: 450 0 0
వేంద్ర గ్రామస్థులు	450 0 0
వేంప్రోగులు	450 0 0
దిర్సుమర్రు	250 0 0
రాయకుదురు	200 0 0
జువ్వలపాలెం	150 0 0
కొపిలివాడ	75 0 0
ఆకివీడు	55 0 0
పోలవరం	50 0 0
గరగపర్రు	50 0 0
యండగండి	32 0 0
కోపెల్ల	30 0 0
ఒక సానుభూతిపరుడు	5 0 0
మొత్తం	2267 0 0

తాడేపల్లి గూడెం

తాడేపల్లి గూడెం తాలూకాలో వృత్తులనుండి వచ్చిన విరాళాల మొత్తం రు. 832లు

వీరులపాడు

నందిగామ తాలూకా వీరులపాడు గ్రామస్తులు యిచ్చిన విరాళం రు. 103.4.3.

కాంగ్రెసువాది విరాళం

(పార్టీ నిధికి రు. 10లు పంపుతూ దానితోపాటు కర్రి ముత్యాలుగారు వ్రాసిన జాబును ఈదిగువను ప్రచురిస్తున్నాం.)

బెజవాడ, మార్చి 20

అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెసు ప్రజానీకలో యేమేమో ప్రకటించారు అప్పుడు జరిగిన పోటీలో కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా తీవ్ర ప్రచారంచేసి నా శక్తి కొలదీ కాంగ్రెసు విజయానికి తోడ్పడ్డాను.

కాని కాంగ్రెసు అధికారంలోకి వచ్చి, ప్రజలకు చేసిందేమిటి? తిండి కరువు, బట్టకరువు, కిరొసిన్ కరువు, కట్టెలు కరువు, మందుల కరువు. ఒకటేమిటి? సకలమూ కరువు.

అన్నింటికీ విపరీతమైన ధరలు. అంతా దొంగవ్యాపారమే.

దొంగవ్యాపారం పోవాలనీ, జమీందారీ విధానం పోవాలనీ, అందరికీ తిండీ, బట్టా అందుబాటులో వుండాలని చెప్పే కమ్యూనిస్టులు ప్రజారక్షణ చట్టానికి బలి చేయబడుతున్నారు.

ఇవన్నీ చూచినమీదట కమ్యూనిస్టులే నిజమైన ప్రజాసేవకులని గ్రహించి నా శక్తి కొలదీ మీ పార్టీకి తోడ్పడాలనే కోరికతో రూ. 10 లు పంపుతున్నాను.

— కర్రి ముత్యాలు

ఉద్యోగాల సమస్యలన్నీ కొత్త మంత్రివర్గం ఆలోచిస్తూంది

మద్రాస్ అసెంబ్లీలో రాజన్ ప్రకటన

మద్రాసు మార్చి 26

మూడు రోజుల అనంతరం నూతన మంత్రివర్గంతో మద్రాసు అసెంబ్లీ నేడు సమావేశమయింది. గతమంత్రుల కాలంలో మిగిలిపోయిన ప్రశ్నోత్తరాలు ప్రారంభమైనాయి.

విక్రమ సింగపురం కాల్పులు

జనవరి 11 వ తేదీన పాపనాశం మిల్లులో ఒక కార్మికుడు జబ్బుగావుండి సెలవు అడిగినా డాక్టరు రామారావు అంగీకరించలేదు. కార్మికుడు తప్పనిసరిగా పనిచేస్తూనే పడి చచ్చిపోయాడు. ఆ కార్మికుని శవానికి ఫోటో తీయించాలని కార్మికులు ప్రయత్నించారు. దానిపై మిల్లు యజమానులు పోలీసులను తెప్పించారు. లాఠీఛార్జీ, కాల్పులు జరిగినాయి. ఈ ఘటనపై అసెంబ్లీలో ప్రశ్న వచ్చినప్పుడు కార్మిక శాఖామంత్రి రాజన్ 4 గురు చనిపోయారనీ, 48 గ్గురు గాయపడ్డారనీ, పోలీసులను కూలీలు కొట్టడంవలన 18 గ్గురు రిజర్వు పోలీసులూ, ఒక సబ్ ఇన్ స్పెక్టరు దెబ్బలు తిన్నారనీ చెప్పారు. పోలీసులు కార్మికులను తరిమి తరిమి కొట్టారా అని కామ్రేడ్ వెంకటేశ్వర్లు అడగగా ఆ సమావేశ వివరాలు తెలవాలంటే తెప్పించుకోవాలని చెప్పారు.

ఈ విషయంలో అనధికార విచారణ జరిపించాలని కామ్రేడ్ వెంకటేశ్వర్లు కోరగా కొత్త ఏముఖానే ఆలోచిస్తానని రాజన్ చెప్పారు.

జబ్బుపడిన మిల్లుకార్మికునికి డాక్టరు సెలవు ఇవ్వనిరాకరించడాన్ని గురించి శ్రీ. ఆనందనంబియార్ వంపిన ప్రశ్నకు రాజన్ ఇలా చెప్పారు:

"కార్మికునికి వైద్యుడు మందుయిచ్చాడు. వైద్యుడు సెలవు అక్కరలేదనటంచేత యజమానులు పనిచేయించారనే రిపోర్టు మాకు లేదు. కార్మికుని కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వనక్కర్లేదు."

డాక్టరు రామారావు మిల్లులో మెడికల్ ఆఫీసరుగా నియమించబడినాక 5 గురు కార్మికులు చనిపోయారనీ, కనుక ఈ చనిపోయిన కార్మికుని మరణం గురించి విచారణ జరపాలని కామ్రేడ్ నీలంమన్ని కోరారు. విచారణ చేయిస్తామని మంత్రి హామీ యిచ్చారు.

కారుమంచి హరిజనులపై దౌర్జన్యాలు

గుంటూరుజిల్లాలో కారుమంచి గ్రామంలోని హరిజనులపై పోలీసు దురంతాలను గురించి తమకు రిపోర్టు వచ్చిందనీ, పోలీసు ఇన్ స్పెక్టరు జనరల్ నుండి వివరాలు కోరామనీ, అవి చేరగానే చర్య తీసుకొంటామనీ, హరిజనులపై అటువంటి దౌర్జన్యాలు జరగకుండా సాధ్యమైనంతవరకు చర్యలు తీసుకొంటామనీ న్యాయశాఖామంత్రి డాక్టర్ సుబ్బరాయన్ ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

వెల్లూరుజైలు డిటెన్యూలు

కామ్రేడ్ వెంకటేశ్వర్లు అడిగిన ప్రశ్నకు డాక్టరు సుబ్బరాయన్ సమాధానమిస్తూ డిటెన్యూలకిచ్చే ఆహారపు అలవెన్సు పెంచడానికీ, వారి కుటుంబాలకు అలవెన్సు లివ్వడానికీ ప్రభుత్వం ఆలోచిస్తూందన్నారు. డిటెన్యూలపై చేసిన నేరారోపణలను అసెంబ్లీముందు వుంచమన్నారు. అర్డినెన్సు క్రింద అరెస్టుచేసిన కాంగ్రెస్‌వాదులను విడుదల చేసినట్లుగా కమ్యూనిస్టులను కూడా విడుదల చేయాలనే ప్రశ్నకు డిటెన్యూల విషయాలన్నీ ఆలోచనలో వున్నాయని ఆయన చెప్పారు.

డిటెన్యూలకు అలవెన్సు హెచ్చించే సందర్భంలో వారిక్చేసేపాలు, పంచదార మొదలగు వాటికిచ్చే డబ్బు హెచ్చిస్తారా యని కమ్యూనిస్టు శ్రీ. లక్ష్మణ (వేలూరు డిటెన్యూలు తిండికి పరిపడ అలవెన్సు ఇవ్వాలని అడిగినప్పుడు, ఈమాత్రం తిండి లేని వాళ్ళు రాష్ట్రంలో ఎందరో వున్నారని చెప్పిన ఖానూద్యుడు ఈ లక్ష్మణ) అడగగా సుబ్బరాయన్ ఆ విషయం నాకంటె మీకే బాగా తెలుసునని అధిక్షేపించారు.

కమ్యూనిస్టులు జైలుగోడకు కన్నంపెట్టి పారిపోవడంచేతనే రాత్రులు లాకప్‌చేస్తున్నారని శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు మంత్రికి జ్ఞాపకం చేశారు.

ప్రకాశంగారి రాజీనామా కారణాలు

ప్రశ్నోత్తరాల అనంతరం మాజీ ప్రధాని ప్రకాశంగారు తాము ఎందుకు రాజీనామాయివ్వవలసివచ్చిందీ ఒక ప్రకటనచేశారు. నేడు సభ ముగిసేటంతకు ఆయన వుపన్యాసం ముగియలేదు. 1947 కి పూర్వము నుండీ తమరిని అణచివేయడానికి ఏమేమిదోకుట్రలు సాగుతూనే వున్నట్లు, కాంగ్రెసు హైకమాండు సహా అకుట్రలలో పాలు తీసుకొన్నట్లు వివరించారు.

అతడు మంత్రివర్గం ఏర్పాటుచేసినప్పుడు కాంగ్రెసులోని గ్రూపులలో ఒక గ్రూపువారు సూచించిన ఒకరిని తాము చేర్చుకొననందుకు ఈ గందరగోళం ప్రారంభమయిందన్నారు. తాము మంత్రివర్గంలో వుండగా అవలంబించిన విధానాన్ని అందరు సభ్యులూ ఆమోదించారన్నారు. మరకదుళ్ళ కోటా వాడుకొనడం గురించి కొందరు కొన్ని అభ్యంతరాలు పెట్టినా, కొత్తమిల్లులు అపేందుకు ఒప్పుకున్నారని చెప్పారు. కొందరు 24 జిల్లాలలో నూ ఒక్కమారుగనే మద్యనిషేధం పెట్టాలన్న దానిపై చర్చలు కొంతహాటుగా నడిచాయి. జమీందారీ బిల్లు విషయమై కొందరు కొన్ని అభిప్రాయభేదాలు సూచించినా సెలెక్టుకమిటీకి పంపి అబిల్లును ప్రవేశ పెట్టడానికి అంతా ఒప్పుకున్నారన్నారు.

ఈవిధంగా అన్ని విషయాలలో సమాన దృష్టితో పనిచేసినవారంతా హఠాత్తుగా తమ యెడ విశ్వాసం కోల్పోవడం ఎట్లు జరిగిందో ఆయనకేమీ తెలియలేదట.

సభ మరునాటికి వాయిదా వేయబడే సమయానికి ప్రకాశంగారి ప్రకటన పూర్తి కాలేదు.

ఉద్యోగాల పంపకం

సింధు లీగు తీర్మానానికి కాంగ్రెసుపార్టీ అసమ్మతి

కరాచీ, మార్చి 25

సింధుఅసెంబ్లీలో లీగుపార్టీవారొక తీర్మానం తెచ్చారు. అందులో ముస్లింలకు నూటికి 73 వంతులు, ముస్లిమేతరులకు 27 వంతులు ఉద్యోగాలివ్వాలని వుంది.

ఈ తీర్మానాన్ని ఆగాబద్రుద్దీన్ ప్రవేశపెడుతూ, జనాభానుబట్టి ఉద్యోగనియామకం జరగాలన్నాడు.

కాంగ్రెస్ సభ్యులు ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసిందనీ, ఈ పంపకం సరికాదని చెప్పారు.

ప్రధాని గులాంహుస్సేన్ హిదయతుల్లా మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం ఉద్యోగాలలో భాగం అడగడం ముస్లిముల హక్కన్నాడు. బొంబాయి కాంగ్రెస్ ప్రభుత్వం ఇదేధోరణిని అవలంబిస్తున్నదన్నాడు (కాని ముస్లింలకు మదరాసుమొదలైనచోట్లనే కాక బెంగాలులో కూడ జనాభా మించి, ఉద్యోగాలకు సైతం ప్రత్యేక సౌకర్యాలు, అధిక స్థానాలు వున్నవి.) ముస్లిములకు 70 వంతులు, హిందువులకు 30 వంతులు ఉద్యోగాలివ్వడం ఉచితమని రావిస్తా నన్నాడు.

అందుకు తీర్మానం 18-12 వోట్లతో నెగ్గింది. కాంగ్రెస్ సభ్యులు తీర్మానానికి అసమ్మతి తెల్పుతూ సభనుండి వెళ్ళిపోయారు.

పెట్టుబడిదారులకు పూర్తి లొంగుబాటు

కేంద్ర శాసనసభలో బడ్జెటుపై లీగుసభ్యుని విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 26

నేడు కేంద్ర శాసనసభలో ఫైనాన్సు బిల్లుపై చర్చ మరల ఎత్తుకొన్నారు. ప్రొఫెసర్ రంగా పన్నుల విధానంమీద కాంగ్రెస్ లీగ్ పార్టీలమధ్య ఏకీభావం కుదిరినందుకు సంతోషిస్తున్నా నన్నారు. ఫైనాన్సు డిపార్టుమెంటు వుద్యోగులు ఆదాయం తక్కువవేసి ఖర్చులు ఎక్కువవేసి కలగాపులగం చేయడం చేతగాక, లేకపోతే ఇప్పుడు అంగీకారం కుదిరిన పద్ధతులలోనే పన్నులు వేసివుండేవారన్నాడు.

బడ్జెటు సూచనలపై జరిగిన రాజీ పెద్ద పెట్టుబడిదారులకు లొంగిపోవడంతప్ప వేరు కాదని తమిజుద్దీన్‌ఖాన్ అందించాడు. ప్రభుత్వంలో ఏకత్వం నెలకొనడం ఒక్కటే సంతోషింపతగివుందని చెప్పాడు.

దేశంమొత్తానికి సక్కములు వేసి పరిస్థితులు మరింత క్లిష్టం చేయవద్దనీ, కొద్దినెలలలోనే పరిస్థితులు బాగుపడగలవని ఆయనచెప్పారు. ఆహారపదార్థాలకిస్తున్న సబ్సిడీలు పేదవారి కుపయోగపడేటట్లుండాలనీ, రైతుల ఉత్పత్తికి తగు విలువ నేర్పరచాలనీ చెప్పారు.

బడ్జెటు సూచనలను ఎదిరించినవారు పెద్ద పెట్టుబడిదారుల తాబేదారులని హాఫిజ్ మహమ్మద్ ఖండించాడు.

ఇర్రిగేషన్ (సెంట్రల్) సక్కములు హెచ్చుచేసి బంజర్లను వ్యవసాయంలోకి తేవాలనీ, చిత్తడి నేలల మురుగు ఓడిచివేసి వ్యవసాయంలోకి తేవాలనీ టి. వి. శఠగోపాలాచారిగారుచెప్పారు. విదేశాలలో ఆహార పదార్థాలు కొనడానికి ఖర్చుపెడుతూన్న సొమ్ము ఆవిధంగా వినియోగపరచాలన్నారు.

అధికోత్పత్తికి ఉద్యమం తగినంతగా ఫలితాల నివ్వలేదనీ, విదేశాలనుండి తెప్పించే ఆహార పదార్థాలకు ఖర్చుచేసే సబ్సిడీలు వ్యవసాయదారులకు ఇచ్చివుంటే ఎక్కువ ఫలితం వుండి వుండేదని సర్దార్ సిన్ చోక్కర్ చెప్పారు.

సరిహద్దు ప్రాంతాలలో నియోగించబడుతూన్న తెల్ల ఆఫీసర్లు రద్దు చేయబడితే తప్ప సరిహద్దు తెగల ప్రజలతో సద్భావాలను ఏర్పరచుకోవడం అసంభవమని ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ చెప్పారు

ఉప్పు చేసుకోనివ్వాలి

ఉప్పు పన్ను రద్దుచేస్తే చాలదనీ, ఉప్పు చేసుకొనే అధికారం ప్రతివానికీ వుండాలనీ ఠాకూర్దాస్‌భార్గవ చెప్పారు. హరిజనుల విద్యాభివృద్ధికి ఒక కోటి రూపాయలు ప్రత్యేకించాలన్నారు. వనస్పతి నెయ్యి ఉత్పత్తిని విరోధించాలన్నారు.

ట్రైసన్ అనే యూరపియన్ సభ్యుడు మాట్లాడుతూండగా సభ మరునాటికి వాయిదా వేయబడింది.

(మొదటిపేజీ తరువాయి)

సోవియటు ప్రతినిధి సూచించారు సూచించాడు. బ్రిటన్, గ్రీసుల పన్నాగం ఫలితంగా ఆ మూడు సూచనలూ ఆ సంఘంచేత నిరాకరించబడ్డాయి. అల్బేనియా ప్రాంతాల్లో మందుపాతరలను తొలగించే కార్యక్రమంలో అల్బేనియాకు స్థానమివ్వాలన్న సోవియటు సూచనను కూడా బ్రిటన్ ఒత్తిడివల్ల నిరాకరించారు. పైగా, అల్బేనియాపై సింగులాడిన గ్రీకు ప్రభుత్వానికి ఆ కార్యక్రమంలో పంతు ఇచ్చారు.

చివరకు, గత నవంబరులో అల్బేనియా సముద్రంలోని మందుపాతరలను తొలగించడానికంటూ బ్రిటిష్ నౌకాదళం వెళ్ళడంపై సంఘంయొక్క కేంద్ర కమిటీ అనుమతి తోనే జరిగిందని బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించింది. అలాంటి అనుమతి ఏదీ యివ్వలేదని ఆ కేంద్ర కమిటీయే తరువాత ప్రకటించింది

పైగా 1945 మే 8 మొదలు 1946 అగస్టు 31 లోగా యూరప్ సముద్రాల్లో 198 నావలు మందుపాతరలు తగిలి దెబ్బతిన్నాయని; వాటి విషయంలో అడుగని నేరారోపణలు ఒక్క అల్బేనియా విషయంలోనే ఎందుకు జరగాలని గ్రోమికో సవాల్ చేశాడు. ప్రజారాజ్యమైన అల్బేనియాపై సామ్రాజ్యవాదుల కక్షే నేరారోపణలకు కారణమని స్పష్టమైంది.

డచ్చి ఇండోనీషియా ఒడంబడికపై సంతకాలు

అపోహలు పూర్తిగాతొలగలేదని షారీర్

బటేవియా, మార్చి 25

డచ్చి, ఇండొనీషియా దేశాలమధ్య ఒడంబడికపై యీవేళ సంతకాలు జరిగాయి. ఇండొనీషియా ప్రజాప్రభుత్వం తరఫున ప్రధాని షారీర్, అర్థికశాఖమంత్రి డాక్టరు గనీ, సంతోషో, రూమీలు సంతకాలు పెట్టారు. డచ్చి ప్రభుత్వం తరఫున డచ్చి ఈస్టుఇండీస్ గవర్నరు జనరలూ, మొట్టమొదట సంప్రతింపులు నడిపినవారూ అయిన డాక్టరు వాన్ మూక్, ప్రస్తుత డచ్చి రాయబార వర్గ అధ్యక్షుడయిన డాక్టర్ షెర్మెర్ హార్న్, డచ్చి కాథలిక్కుపార్టీ ప్రముఖుడయిన మార్సు వాన్‌పాల్ సంతకాలు పెట్టారు.

ఒడంబడిక షరతులు

గత డిసెంబరు మాసంలో బ్రిటిష్ మధ్యవర్తి అయిన లార్డ్ కిల్లార్న్ అధ్యక్షత కింద చెరిబాన్ అనే నగరంవద్ద జరిగిన ఉభయపక్ష సమావేశంలో ఈ ఒడంబడిక ముసాయిదా తయారయింది. ఈ ముసాయిదా ప్రకారం జావా, సుమత్రా, మదోరా ప్రాంతాలపై ఇండొనీషియా రిపబ్లిక్కు ప్రభుత్వపు స్వతంత్రాధికారాన్ని డచ్చి ప్రభుత్వం గుర్తిస్తుంది. ఈ దేశాల్లో, డచ్చి సేనల ఆక్రమణక్రింద ఉన్న ప్రదేశాలను 1949 జనవరి మొదటి తేదీవరకి రిపబ్లిక్కు ప్రభుత్వానికి పూర్తిగ వప్పగించాలి.

ఇండొనీషియా రిపబ్లిక్కూ, ఈస్టు ఇండీస్ లోని ఇతర దీవులూ కలిసి 'యునైటెడ్ స్టేట్స్ అఫ్ ఇండొనీషియా'గా ఏర్పడాలి. కాని ఇతర దీవుల్లో ఏదైనా దీనిలోచేరడానికి ఇష్టపడకపోతే, అది ఇండొనీషియా రిపబ్లిక్కుతోను, డచ్చి ప్రభుత్వంతోను ప్రత్యేక ఒడంబడిక కుదుర్చుకోవచ్చు.

ఈ యునైటెడ్ స్టేట్స్ అఫ్ యిండొనీషియా, దక్షిణఅమెరికా ప్రాంతంలో వున్న డచ్చిదీవులూ, హాలెండూ కలిసి 'నెదర్లాండు యూనియన్' రాజ్యాంగంగా ఏర్పడాలి. ఈ యూనియన్ ప్రభుత్వ సంస్థలను ఇండొనీషియా, డచ్చి ప్రభుత్వాలు కలిసి ఏర్పరుస్తాయి.

విదేశాంగశాఖ, రక్షణ, అవసరమైనంతవరకు ఆర్థికశాఖ, సంస్కృతీ, ప్లానింగు మొదలయినవి ఉమ్మడిగా చూడాలి. ఈ ఉమ్మడి శాఖలన్నీ యూనియన్ ప్రభుత్వం కింద వుంటాయి.

అంతరాయాలు

హాలెండులో అభివృద్ధి నిరోధకులకు ఈ ఒడంబడికకూడ కంటకమయింది. మంత్రుల్లో కొందరు దానికి, తమ యిష్టంవచ్చిన నిర్వచనాలు చెప్పి, వానినికూడ ముసాయిదాలో యిరికించాలన్నారు. ఇండొనీషియా ప్రభుత్వం అందుకంగీకరించలేదు. ఈ లోగా డచ్చి మిలిటరీ అధికారులు, ఒడంబడికకు భంగకరంగా దురాక్రమణ చర్యలు ప్రారంభించారు. ఇండొనీషియా ప్రజాప్రభుత్వం వీటిని ధైర్యంగా ఎదుర్కొంది.

హాలెండులోని కమ్యూనిస్టులూ, ట్రేడ్ యూనియన్ ఉద్యమమూ, ఇతర అభివృద్ధికర వర్గాలూ వెంటనే యుద్ధాన్ని విరమించి, ముసాయిదా ఒడంబడికపై సంతకాలు పెట్టాలని తీవ్రాందోళన సాగించాయి. డచ్చి ప్రభుత్వం లొంగిరాక తప్పిందికాదు. మంత్రులు పెట్టిన నిర్వచనాలకు ఇండొనీషియా ప్రభుత్వం కట్టుబడి ఉండనక్కరలేదని ఒప్పుకోక తప్పిందికాదు. అప్పైనే ఈవేళ సంతకాలు జరిగాయి.

షారీర్ ప్రసంగం

సంతకాల అనంతరం మాట్లాడుతూ షారీర్ ఇలా అన్నాడు.

"ఈ సంతకాలతో ఇండొనీషియా పరిస్థితులు చాలవరకు చక్కబడగలవు. కాని, ఇండొనీషియా ప్రజల్లో అపోహలూ, అనుమానాలూ ఇంకా చాలవరకు తేకపోలేదు. ఇంతవరకు డచ్చి అధికారులు ప్రవర్తించిన తీరునుబట్టి, ఇకముందుకూడా ఏమి జరుగుతుందో అనేఅనుమ్మకం లేకపోలేదు. [illegible] ఒకరినొకరు శత్రువులుగా చూ[illegible] రెండుపక్షాలవారూ అయుధపాణులై [illegible]

"అయినా ఈ సంతకాలతో, యుగోదయంపట్ల ఆశలు కలుగు[illegible] స్వాతంత్ర్యబాటలో మా అ[illegible] దీనిని మొదటిమెట్టుగా, వరిగణి[illegible] కొత్తయుగంలో మా స్వాతంత్ర్య[illegible] మరొకరిపై యుద్ధవినాదంగా కాకుండా, మానవాభివృద్ధికి ఆకాంక్షగా ధ్వనించ[illegible]

డచ్చి ప్రతినిధులు షెర్మర్ హార్న్ [illegible] మూక్ రెండుదేశాల చరిత్రలోను [illegible] ప్రధానమైన ఘట్టమన్నారు.

బెవిన్, స్టాలిన్ సంభాషణలు

మాస్కో, మార్చి [illegible]

బ్రిటిష్ విదేశాంగ మంత్రి బెవిన్ [illegible] రాత్రి స్టాలిన్‌ను కలుసుకొన్నారు. మాస్కోలో బ్రిటిష్ రాయబారికూడా అతనివెంట వెళ్ళారు.

స్టాలిన్‌ను ఒకమారు కలుసుకోవాల[illegible] ఉంది అని రెండురోజుల క్రిందట బెవిన్ మొలటావ్‌కు తెలియ చేశాడు. [illegible] సమ్మతించి నేటి ఇంటర్వ్యూ ఏర్పాటు చేయబడింది. ఏ విషయాలు చర్చిస్తారు అన్న దానిని గురించి అధికారికంగా ఏమీ తెలియలేదు.

సోంపేట తాలూకా రైతు నాయకులకు జామీను నిరాకరణ

సోంపేట, మార్చి [illegible]

మార్చి 4, 8 తేదీలలో అరెస్టు చేయబడిన సోంపేట తాలూకా రైతునాయకులను ఇక్కడ సబ్‌జైల్లో నిర్బంధించారు. వీరిపై శ్రీకాకుళం సబ్‌కలెక్టరు కోర్టులో ప్రైవేటు కేసు పెట్టబడింది. వీరిలో కిసాన్ కాంగ్రెసుకు సంబంధించిన 3 గ్గురిని జామీనుమీద విడుదల చేశారు. మిగతా 14 గురిని కూడ వదిలివేయమని 15వ తేదీన సబ్‌కలెక్టరువద్ద ప్రజలు పిటిషన్ పెట్టారు. వీరినికూడ విడుదల చేస్తామనీ, మరునాడు జామీన్‌దార్లనురమ్మనీ తాసీల్దారు చెప్పాడు. అదే విధంగా 16వ తేదీని జామీన్‌దార్లు తిరిగి తాసీల్దారువద్దకు వెళ్ళారు. కాని, సబ్‌కలెక్టరు జామీను నిరాకరించాడనీ, కేసు విచారణ శ్రీకాకుళంలో 22 వ తేదీన జరుగుతుందనీ తాసీల్దారుగారు అన్నారు.

ఈవిధంగా 3 రోజులు తిప్పి ఒకే కేసుకు సంబంధించిన వారిలో కిసాన్ కాంగ్రెసువారిని వదిలి రైతుసంఘ సేవకులకు జామీను నిరాకరించబడింది. ప్రజలు చాల అసంతృప్తి చెందారు. రైతుసంఘానికి సంబంధించిన వారిని వదలకూడదని ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సహాయ కార్యదర్శి గౌతు లచ్చన్న అధికారులపై వత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది.

సోంపేట జైలులో క్షయరోగి అవస్థ

సోంపేట మార్చి 22

107 వ సెక్షనుక్రింద నిర్బంధింపబడి, జామీను నిరాకరింపబడిన రైతుసేవకుడు మాదిన రామన్న క్షయవ్యాధితో పీడింపబడుతున్నారు. ఈయన సోంపేట సబ్‌జైలులో ప్రమాదస్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది. సరియైన వైద్యసౌకర్యంకూడ యివ్వబడటం లేదు. ఈయనకు జామీను నిరాకరించడంతో చాల అన్యాయమని ప్రజలు భావిస్తున్నారు. ఈయన విడుదలకై ప్రజలంతా ఆందోళన సాగించాలని తాలూకా రైతుసంఘం విజ్ఞప్తి చేస్తోంది.

Edited, Printed & Published by Katragadda Rajagopala Rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada.

END OF ISSUE